ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 24 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 6

విద్యతో పాటు
మానవత్వ విలువలు కలిగిన
# విద్యార్థులు
6

స్కూల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు ఆదర్శం
మెరిట్ విద్యార్థులకు సన్మానం.. ఖానాపూర్ ఎస్ ఐ శ్రావణి

# భూ భారతి ద్వారా సాదా బైనామా



మా సమస్యలకు
పరిష్కారం
మండలానికి ఓ గ్రామంలో
గ్రా మ సదస్సులు
అంబేద్కర్ జయంతి 14న
భూ భారతి చట్టం అమలు
ధరణి స్థానంలో నూతన
భూ భారతి
జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధర ణి స్థానంలో నూతన భూ భార తి చట్టంను అమలులోకి తీసు కొచ్చిందని, ఈ పథకం ద్వారా సాదా బైనామా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుంద ని, జిల్లాలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి గ్రామాల వారిగా గ్రామ సదస్సులు ఏ ర్పాటు చేసి భూభారతి చట్టం పై అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపా రు. ఆదిలాబాద్ జిల్లాఉట్నూర్ లోని కేబీ కాంప్లెక్స్ లో మంగళ వారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవ గాహన సదస్సులో జిల్లా కలెక్ట ర్, శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, సబ్ కలెక్టర్ యువ రాజ్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రై తులు తమ సమస్యలను కలె క్టర్ కు వివరించారు. పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా రై తులకు చట్టం పై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మాట్లాడుతూ భూ భార తి ద్వారా సాదా బైనామ సమ స్యలకు పరిష్కారం లభిస్తుం దని, ఈ కొత్త పోర్టల్ తో రైతు లకు వారి భూములపై అన్ని రకాల హక్కులు కల్పించ బడ తాయని పేర్కొన్నారు. ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి రా ష్ట ప్రభుత్వం ధరణిని రద్దుచే సి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చ ర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసు కొ చ్చిందన్నారు. భూ భారతి




బస్టాండ్ వద్ద పోలీస్ సబ్ కంట్రోల్
# ప్రారంభం

నేరాల నియంత్రణకై పోలీస్ సబ్ కంట్రోల్ తిరిగి ప్రారంభం
బస్టాండ్, పరిసర ప్రాంతాలలో ఎలాంటి
అసాంఘిక కార్యకలా పాలు జరగకుండా పర్యవేక్షణ
ఉదయం నుండి రాత్రి వరకు అందుబాటులో పోలీసు సిబ్బం ది
తక్షణ సహాయార్థం ఒక ఎఎస్ ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబు ల్
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ బస్టాండ్, పరిసర ప్రాంతాలలో ఎలాంటి నేరాలు జరగకుండా ముందు జాగ్రత్త చ ర్యల్లో భాగంగా ఆదిలాబాద్ జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ పోలీస్ సబ్ కంట్రోల్ ను ప్రారంభించారు. మొదటగా వే దమంత్రోచ్ఛారణల నడుమ జి ల్లా ఎస్పీ పోలీస్ సబ్ కంట్రోల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు. అనంతరం ఏ ఎస్ ఐ ముకుందరావు కు సబ్ కంట్రోల్ రూమ్ బాధ్యతలను ..మిగతా 2లో

ఇంటర్మీడియట్ పరీక్షలలో
# సింగరేణి విజయ దుందుభి

అత్యుత్తమ ఫలితాలు సాధించిన
సింగరేణి మహిళా జూనియర్ కళాశాల
ఇంటర్ ద్వితీయలో 80 శాతం ఉత్తీర్ణత
ఇంటర్ ప్రథమలో 73 శాతం ఉత్తీర్ణత
ఇంటర్ విద్యార్థిని
హాసిని 992 మార్కులతో సరికొత్త రికార్డు
రాష్ట్ర ఉత్తీర్ణత శాతం కన్నా ఉత్తమ ఫలితాలు

2



సింగరేణి జనరల్ మజ్దూర్లను
# జనరల్ అసిస్టెంట్‌గా గుర్తింపు

కార్మికుల డిజిగ్నేషన్ మార్పును అమలు జరుపుతూ
సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు
నెరవేరిన 14 వేల మంది జనరల్ మజ్దూర్ల కోరిక

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి): సింగరేణి సంస్థలో కేటగిరి-1లో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను ఇకపై ఆ పేరుతో కాకుండా జనరల్ అసిస్టెంట్ గా నామకరణం చేస్తూ సింగరేణి యాజమాన్యం ఏప్రిల్ 23న ఉత్తరులు జారీ చేసింది.ఇటీవల జరిగిన జాతీయ స్థాయి వేజ్ బోర్డు ఒప్పందంలో ఈ పేరు మార్పునకు సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని సింగరేణి సంస్థ చైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ తక్షణమే అమలు జరపాలని ఆదేశించడంతో ఈ మేరకు సర్క్యులర్ ..మిగతా 2లో



## సింగరేణి జనరల్ మజ్దూర్లను జనరల్ అసిస్టెంట్‌గా గుర్తింపు

మొదటి పేజీ తరువాయి...

జారీ చేయడం జరిగింది. దీనితో జనరల్ మజ్దూర్ అనే పేరు ఇకపై కనుమరుగు కానుంది. దీనిపై సింగరేణిలోని 14 వేల మంది జనరల్ మజ్దూర్ల తోపాటు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు సింగరేణి సంస్థలో కేటగిరీ-1 లో పనిచేసే వారిని జనరల్ మజ్దూర్ అని పిలవడం అలవాటుగా వస్తుంది. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు, కూలి అని అర్థం. సింగరేణి సంస్థలోనే కాక కోల్ ఇండియాలో కూడా ఈ కింది స్థాయి ఉద్యోగులను ఇదే పేరుతో పిలుస్తూ వస్తున్నారు. బొగ్గు తవ్వకం తొలి రోజుల్లో గుత్తే దారులే యజమానులుగా ఉంటుండేవారు. బొగ్గు తవ్వడం కోసం పల్లె ప్రాంతం నుంచి కూలీలను (మజ్దూర్) లను తీసుకొని వస్తుండేవారు. కాలక్రమంలో బొగ్గు గనులు జాతీయకరణ జరిగిన తర్వాత ఈ మజ్దూర్ లను అన్ని రకాల శారీరక శ్రమకు సంబంధించిన పనులకు వినియోగిస్తుండేవారు. కనుక వీరిని జనరల్ మజ్దూర్ లుగా గుర్తించడం చేశారు. గతంలో కేవలం నిరక్షరాస్యులు మాత్రమే జనరల్ జనరల్ మజ్దూర్లు గా పనిచేస్తుండేవారు. కానీ నేడు కారుణ్య నియామకాల్లో ఉన్నత చదువులు చదివిన వారు కూడా తొలుత బదిలీ వర్కర్లుగా ఎంపికై ఏడాది తర్వాత జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడుతున్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో జనరల్ మజ్దూర్లు కూడా కీలకంగా ఉంటున్నందువల్ల, వీరి వృత్తికి కూడా సముచిత గౌరవం ఇవ్వాలన్న ఉద్దేశంతో జనరల్ మజ్దూర్ అనే పేరును తొలగించి జనరల్ అసిస్టెంట్ గా మార్పు చేశారు. ఈ మార్పును వెంటనే అమలు జరిపిన సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ కు కార్మికులు, కార్మిక సంఘాలు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాయి.

## నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**కొత్త భూభారతి ఆర్ ఓ ఆర్ యాక్ట్ 2025 భూమి హక్కుల భద్రత.**

**భూ సమస్యల పరిష్కారం**

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 23** సమస్త బజార్ హత్నూర్ మండల రైతు / గ్రామ పటేల్/ ప్రజా ప్రతినిధులు/ వివిధ రైతు కూలి, విద్యార్థి సంఘాలు, వివిధ కుల సంఘ ప్రతినిధులు మరియ ప్రింట్ అలాగే ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు లందరికీ తెలియ జేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ బదులుగా కొత్త భూ భారతి ఆర్ ఓ ఆర్ యాక్ట్ 2025 భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం మరియు రైతు మేలు కోసం ప్రవేశ పెట్టడం జరిగిందీ అట్టి చట్టంపై సమస్త ప్రజలకు ముఖ్యంగా రైతులకు అవగాన కల్పించుటకు నిర్ణయించినారు. అందులో భాగంగా తేదీ 24.04.2025 రోజున ఉదయం 9.00 గంటకు, జిల్లా పరిషత్ పాఠశాలలో బజార్ హత్నూరు, యందు రైతు అవగహన సదస్సు, మండల్ తహసీల్దార్ బజార్ హత్నూరు ఆధ్వర్యంలో జరుగును,ఇట్టి సదస్సులో కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం గురించి వివరించడం జరుగుతుంది. కావున సమస్త వివిధ పార్టీ ప్రజా ప్రతినిధులు, రైతులు, రైతు కూలీలు, వివిధ కుల సంఘాల సభ్యులు , విద్యార్థి సంఘాలు మరియు మేధావులు మరియు మీడియా మిత్రులు అందరూ అధిక సంఖ్యలో హాజరై కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం గురించి తెలుసుకోవాలని కోరడమైనది. ముఖ్యంగా ధరణి లో సమస్యలు పరిష్కారం కాని రైతులు ఇట్టి చట్టంను ఉపయోగించుకోవాలని కోర నైనది. అలాగే భూ సమస్యలు ఏవైనా ఉంటే రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించబడుతుంది. అని మండల్ తాసిల్దార్ శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# భూ భారతి ద్వారా సాదా బైనామా

మొదటి పేజీ తరువాయి...

చ ట్టం ద్వారా రైతులకు సంబం ధించిన అన్ని భూ సమస్యల ను పరిష్కరించ డమే కాకుం డా, వారికి భూధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణి లో అధికారులకు అధి కా రాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం ని మిత్తం రైతులు, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతి లో అలాంటి అవసరం లేదని తెలిపారు. కింది స్థాయి అధికా రుల వద్ద పొరపాట్లు జరిగితే లేదా పని కాకపోయినా పై స్థా యి అధికారులు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉంద న్నారు. ధరణిలో సాదా బైనా మాల పరిష్కారానికి ప్రొవిజన్ లేకపోయిందని, కొత్త పోర్టల్ లో వాటికి పరిష్కారం లభిస్తుం దని తెలిపారు. అధికారులు ఈ చట్టాన్ని పకడ్బందీగా అమ లు చేయాలని, జూన్ 2 తర్వా త జిల్లాలోని అన్ని మండలా ల్లోని రెవెన్యూ గ్రామాలలో రెవె న్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతుల నుంచి సమస్యల దర ఖాస్తులను అధికారులు స్వీక రిస్తారని కలెక్టర్ తెలిపారు. ధరణిలో లేని అనేక వెసులు బాట్లు భూ భారతి చట్టంలో ఉ న్నాయన్నారు. భూ భారతిలో తహసిల్దార్ వద్ద నే చాలా సమ స్యలు పరిష్కారం అవుతాయ ని, ఇవి కూడా ఉచితంగానే పరిష్కారం అవుతాయని, ఎ వరు ఎలాంటి డబ్బులు ఇ వ్వాల్సిన అవసరం లేదన్నా రు. కింది స్థాయి నిర్ణయాన్ని పై స్థాయిలో అప్పీల్ చేసే అవకా శం భూ భారతిలో ఉందన్నా రు. ప్రస్తుతం అందరికి ఆధార్ కార్డులు ఉన్నట్టే ఇకపై ప్రతీ రైతుకు తన భూమికి సంబం ధించిన అన్ని



వివరాలతో కూ డిన భూదార్ కార్డును అందిం చడం జరుగుతుందని, జూన్ 2 తర్వాత అధికారులే మీ మీ గ్రా మాలకు వచ్చి ఇలాంటి సద స్సులు ఏర్పాటు చేసి సమస్య లపై దరఖాస్తులను స్వీకరి స్తా రని తెలిపారు. ఈ సదస్సులో అదనపు కలెక్టర్ శ్యామలా దే వి, సబ్ కలెక్టర్ యువరాజ్, ఎ మ్మార్వో ప్రవీణ్, ఎంపీడీవో, ప్ర త్యేక అధికారి, రైతులు, ప్రజ లు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ పరీక్షలలో సింగరేణి విజయ దుందుభి

**అత్యుత్తమ ఫలితాలు సాధించిన సింగరేణి మహిళా జూనియర్ కళాశాల**

**ఇంటర్ ద్వితీయలో 80 శాతం ఉత్తీర్ణత**

**ఇంటర్ ప్రథమలో 73 శాతం ఉత్తీర్ణత**

**ఇంటర్ విద్యార్థిని హాసిని 992 మార్కులతో సరికొత్త రికార్డు**

**రాష్ట్ర ఉత్తీర్ణత శాతం కన్నా ఉత్తమ ఫలితాలు**

**అభినందనలు తెలిపిన సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండీ**

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి):** మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కొత్తగూడెంలోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాల విజయ దుందుభి మోగించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 71.37 కాగా ఈ కళాశాల 81 శాతం సాధించింది. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 66.89 కాగా ఈ కళాశాల 73.0 7 శాతం సాధించి తన ప్రతిభను చాటింది.ఇంటర్ ద్వితీయ లో కళాశాల విద్యార్థిని హాసిని 1000 మార్కులకు 992 మార్కులు సాధించి కళాశాలలో సరికొత్త రికార్డు నెలకొల్పడంతో పాటు రాష్ట్రస్థాయి ర్యాంకర్ గా నిలిచింది. అలాగే జూనియర్ హెచ్.ఈ.సి. విద్యార్థిని షేక్ అయిషా ఫర్హాత్ 500 మార్కులకు 489 సాధించి రాష్ట్రస్థాయిలో నిలబడింది. జూనియర్ ఎం.ఈ.సి. విద్యార్థిని సోనాలి బజాజ్ 487 మార్కులతో రాష్ట్రస్థాయి టాపర్ లలో ఒకరుగా నిలిచింది. బై.పి.సి నుండి ఐశ్వర్య 431/440, ఎం.పీ.సీ. నుండి జె.రేణుశ్రీ 460/470, సి.ఇ.సి. నుండి షేక్ నశ్రీన్ సుల్తానా 459/500 సాధించి అగ్రభాగాన నిలిచారు.

### ఛైర్మన్ అభినందనలు

సింగరేణి మహిళా జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి సగటు ఉత్తీర్ణత కన్నా ఎక్కువ ఉత్తీర్ణత సాధించడమే కాక పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడంపై సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఇకపై కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ ఇచ్చిన స్ఫూర్తితో, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డైరెక్టర్ (పి. పి. మరియు పా) కే.వెంకటేశ్వర్లు సహకారంతో కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థుల కృషి ఫలితంగా ఉత్తమ ఫలితాలు సాధించామని ఇకపై కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తామని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ తెలియజేశారు.



## బస్టాండ్ వద్ద పోలీస్ సబ్ కంట్రోల్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బస్టాండ్ లో, పరిసర ప్రాంతాలలో ఎ లాంటి చిన్న చిన్న దొంగ తనా లు, పిక్ పాకెట్స్, ఈవిటీజింగ్, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తక్షణ సహాయంగా జిల్లా పోలీ సు యంత్రాంగం అందుబాటు లో ఉంటుందని, ఎలాంటి స మస్యలకైనా క్షణాల వ్యవధిలో స్పందించే విధంగా ఉదయం నుండి రాత్రి వరకు ఒక ఏఎస్ ఐ ఒక హెడ్ కానిస్టేబుల్ ఒక కానిస్టేబుల్ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందిస్తా రని తెలిపారు. బస్టాండ్ వద్ద లోపల ఎలాంటి ఆసాంఘిక కా ర్యకలాపాలు చోటు లేకుండా పర్యవేక్షించే విధంగా పోలీస్ సబ్ కంట్రోల్ ఏర్పాటు చేయ డం జరిగిందని తెలిపారు. అదే విధంగా వీరు గంజాయి, మాద కద్రవ్యాల ను సేవించడం, వ్యా పారం చేయడం, రవాణా లాం టి అంశాలను గమనిస్తూ ని యంత్రిస్తూ ఉంటుందని తెలి పారు. సబ్ కంట్రోల్ రూమ్ లో ప్రజలు అత్యవసర సమయాల లో స్పందించి పోలీసు సేవల ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి, పట్టణ సీఐలు సిహెచ్ కర్ణాకర్ రావు, బి సునీల్ కు మార్, ప్రణయ్ కుమార్, ఏఎస్ ఐ ముకుందరావు సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.

## తీవ్ర కాలేయ జబ్బున్న సింగరేణి కార్మికులకు సగం జీతంతో ప్రత్యేక సెలవు

### ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం

### గతంలో ఉన్న ఏడు వ్యాధులకు అదనంగా కాలేయ వ్యాధి చేరిక

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి):** తీవ్ర కాలేయ వ్యాధి (లివర్ సిరోసిస్) బారిన పడిన సింగరేణి కార్మికులకు 50 శాతం వేతనంతో ప్రత్యేక సెలవు మంజూరు చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈ వెసులుబాటును ఏడు తీవ్ర వ్యాధులకు మాత్రమే వర్తింప చేస్తున్నారు. గుండె జబ్బు, క్షయ, క్యాన్సర్, కుష్టు, పక్షవాతం, మూత్ర కోశ వ్యాధులు, ఎయిడ్స్ మెదడు వ్యాధులుకు ఈ స్పెషల్ లీవ్ ఇస్తున్నారు. కాగా ఇటీవల కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఎన్సీడబ్ల్యూఏ 11వ వేతన ఒప్పందంలో లివర్ సిరోసిస్ (తీవ్ర కాలేయ వ్యాధి) బాధితులకు కూడా స్పెషల్ లీవ్ వర్తింపచేయాలని నిర్ణయించడంతో సింగరేణి యాజమాన్యం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.తీవ్ర కాలేయ వ్యాధికి గురైన కార్మికునికి స్పెషల్ లీవు మంజూరు చేయవచ్చుని, వ్యాధి నయమై, విధులకు ఫిట్ అయ్యేంతవరకు అతనికి 50 శాతం వేతన మొత్తం (బేసిక్ పే, వీడిఏ, ఎస్.డి.ఏ లో 50 శాతం ) చెల్లించవచ్చుని సర్క్యులర్ లో పేర్కొన్నారు. సంస్థ ఛైర్మన్ ఎండీ.ఎన్.బలరామ్ ఆదేశం మేరకు జీఎం పర్సనల్ (ఐ.ఆర్, పియం) ఏప్రిల్ 23న ఈ సర్కులర్ ను జారీ చేశారు.



## ఉగ్రవాదులు కనిపిస్తే కాల్చి చంపేయాలి

### త్వరలోనే ప్రతీకారం తీర్చుకుంటాం

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**బాసర ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)** జమ్ము కాశ్మీర్లో జరిగిన ఘటన దురదృష్టకరమని, ఉగ్రవాదులు కనిపిస్తే కాల్చి చంపేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. కుంటాల మండల కేంద్రంలో జమ్ము కాశ్మీర్లోని పహాల్ గామ్ లో ఉగ్రవాదులు పాల్పడిన దుశ్చర్యపట్ల నిరసన వ్యక్తం చేస్తూ, అమరవీరులకు నివాళులు అర్పించి, కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు ఖండించాయని, అమెరికా బ్రిటన్ జపాన్ ఆస్ట్రేలియా రష్యా తో పాటు పలు దేశాలు భారత్ కు మద్దతు ప్రకటించాయన్నారు. త్వరలోనే ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకుంటామని, పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. హిందువులంతా ఒక్కటై, దేశాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## క్రమబద్ధీకరణకు భారీ స్పందన

### 44 వేల పైగా దరఖాస్తులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్23 ( ప్రజాజ్యోతి )** జిల్లాలో మొత్తం ఇప్పటివరకు 6277 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించారని జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 44 వేల 602 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయని, ఇందులో ఆమోదం పొందిన దరఖాస్తుదారులు 6277 మంది రిజిస్ట్రేషన్ రుసుమును చెల్లించి తమ దరఖాస్తులను క్రమబద్ధీకరించుకున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో రుసుములు చెల్లించినవారిలో ఐదుగురిని ఎంపికచేసి సంబంధిత అధికారులతో కలిసి రేపు మధ్యాహ్నం 3 గంటలకి కలెక్టరేట్ లో సన్మానించ నిర్ణయించామని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఒకే ఒక్కడు.. అందరివాడు

### టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుని వాంకిడిలో ఘనంగా జన్మదిన వేడుకలు





**వాంకిడి, ఏప్రిల్23( ప్రజా జ్యోతి)** వాంకిడి మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వాంకిడి మండల ఉద్యమ కెరటం రిపోటర్ విభూతి శివ శంకర్ ఆధ్వర్యంలో మరియు జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన్మదిన సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ చేశారు, అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో అబ్దుల్ రెహమాన్ జన్మదిన సందర్భంగా విభూతి శివశంకర్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు, తదనంతరం యువకులు, విద్యావేత్తలు, ప్రైవేట్ ఉపాధ్యాయులతో , రంగ రంగ వైభవంగా అబ్దుల్ రహమాన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉద్యమ కెరటం విభూతి శివశంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రత్నం తిరుపతి, జాడే శీను, రోడ్డ శంకర్,దుర్గం భీంరావు, డిప్యూటీ తాసిల్దార్ శ్రావణ్ కుమార్, ఆర్ ఐ మజిత్, డాక్టర్ ఉప్రే వినయ్ కుమార్, ఆరోగ్య విస్తనాధికారి పెందుర్ రవిదాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా భాద్యత

### మురళీకృష్ణ, మున్సిపల్ కమీషనర్ చెన్నూరు



**ప్రజాజ్యోతి ఏప్రిల్ 23(చెన్నూరు)** ప్రజా సమస్యలపై స్పందిస్తూ, సత్వరమే సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా 18వార్డులోనూ ప్రత్యేక అధికారులను నియమించినట్లు, మున్సిపాలిటీలో వీధి దీపాలు, పారిశుధ్యం, చెత్త బండ్లు సమయానికి రాకపోవడం, నీటి సరఫరాలో అంతరాయం వాటిల్లినా ఆయా వార్డు అధికారికి పిర్యాదు చేస్తే సత్వరమే పరిస్కారించడం జరుగుతుందని, వేసవికాల నేపథ్యంలో నీటి సమస్య అధికంగా ఉన్నట్లయితే అవసరం అయితే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. సమస్యలు లేని మున్సిపాలిటీనే తమ ధ్యేయమని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని, కావున ప్రజలు సమస్య తలెత్తిన వెంటనే సమాచారం అందించి, స్వచ్ఛ మున్సిపాలిటీ స్థాపనలో ప్రజలూ భాగం కావాలని, తమకు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ కోరారు.




## చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో చదువుకోవాలి

### సి ఐ దేవేందర్

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 23(చెన్నూర్).** విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళిక బద్ధం గా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని చెన్నూరు సిఐ దేవేందర్ రావు సూచించారు. బుధవారం పట్టణం లోని ఎస్.ఎస్.ఆర్ ఫంక్షన్ హాలు లో నిర్వహించిన రైజింగ్ సన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ గ్రాడ్యు యేషన్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ఎలాంటి వ్యసనాలకు అలవాటు పడొద్దని, ముఖ్యం గా స్మార్ట్ ఫోన్లు, ఆన్ లైన్ గేమ్స్, సోషల్ మీడియా కు వీలైనంత దూరం గా ఉండాలన్నారు. ఈ విషయం లో ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు కూడా అప్రమత్తం గా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మోటివేషనల్ స్పీకర్ వివేక్ విద్యార్థులు-తల్లి దండ్రులు-ఉపాధ్యాయుల సమన్వయం పై అవగాహన కలిపించారు. ప్రతిభకనబరిచిన విద్యార్థులకు సర్టిఫికేట్స్, మెడల్స్ ను సిఐ దేవేందర్ రావు పాఠశాల కరస్పాండెంట్ ఖాజా ఖంరోద్దీన్ అందజేశారు.పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టార్ రవి, టీచర్లు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ యువగళం

### జాడి రాజేందర్, కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 23(చెన్నూరు)** చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశయ సాధనలో భాగంగా నిరుపేదలకు ఎల్లవేళలా కాంగ్రెస్ యువగళం అండగా ఉంటుందని కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ అన్నారు. ఇటీవలే గుండె పోటుతో మరణించిన సెగ్గం రాజయ్య అనే కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నారని, ఆయన బాటలోనే నడుస్తూ ఎమ్మెల్యే వివేక్ ఆదేశానుసారం రాజయ్య కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందని, రానున్న రోజులోనూ వివేక్ యువగళ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు సొదారి రాజబాపు, ఉపాధ్యక్షుడు జాడి ప్రేమ్ చంద్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు దూనె పోచం, యువ నాయకులు జాడి శ్రావణ్, స్వామి దాస్, బన్నీ, రాజబాపు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.






# ఉగ్రవాదులది పిరికి చర్య

### తీవ్రంగా ఖండించిన స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు

**బాసర ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు నిర్మల్ జిల్లా బాసర మండల మాజీ సర్పంచులు.పి.సతీశ్వర్ రావు,డి.లక్ష్మణ్ రావు,ఏం. రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూకశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాద దాడి హేయమైన చర్య అని ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి వారు ప్రగాఢ సంతాపం తెలిపారు.మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి క్షతగాత్రులు అతి త్వరగా కోలుకోవాలని సరస్వతి అమ్మవారిని వేడుకున్నారు.



### బాధిత కుటుంబాలను పరామర్శించి

# ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మండలంలోని రాజురా గ్రామంలో ఇటీవల అప్పుల బాధతో మృతి చెందిన కొండ్ర సత్యనారాయణ, లచ్చు నాయక్ తండాకు చెందిన నాగవత్ నిలబాయి కుటుంబ సభ్యులను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఇరువురు మృతుల కుటుంబాలకు 5వేల చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకుంటాం

### పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్పాలి.

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి).** జమ్ము కాశ్మీర్లో జరిగిన ఘటన దురదృష్టకరమని, ఉగ్రవాదులు కనిపిస్తే కాల్చి చంపేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. జమ్ము కాశ్మీర్లోని పహాల్ గామ్ లో ఉగ్రవాదులు పాల్పడిన దుశ్చర్యపట్ల నిరసన వ్యక్తం చేస్తూ జిల్లా లోని కుంటాల మండల కేంద్రంలో ఉగ్రవాదులు పాల్పడిన దుశ్చర్యపట్ల నిరసన వ్యక్తం చేస్తూ, అమరవీరులకు నివాళులు అర్పించి, కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు ఖండించాయని, అమెరికా బ్రిటన్ జపాన్ ఆస్ట్రేలియా రష్యా తో పాటు పలు దేశాలు భారత్ కు మద్దతు ప్రకటించాయన్నారు. త్వరలోనే ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకుంటామని, పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. హిందువులంతా ఒక్కటై, దేశాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# ఉగ్రవాద చర్యలకు నిరసనగా హిందువుల కొవ్వొత్తుల ర్యాలీ





## పార్టీలకతీతంగా కార్యక్రమం

ఖానాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) పాక్ ఉగ్రవాదుల చర్యకు నిరసనగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి తెలంగాణ తల్లి చౌక్ వరకు హిందూ ఉత్సవ సమితి బజరంగ్దళ్ తో పాటు పార్టీల కతీతంగా పలువురు నాయకులు హిందువులు కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు అమరులైన కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి ఉగ్రవాద చర్యల్ని తీవ్రంగా ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలుగై కొని ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్ర రాజ్యం సురేష్ కార్యదర్శి శెట్టి శ్యామోహన్రావు పడాల రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకం రాజేందర్ రాజు రా సత్యం తోట సత్యం దొనికేని దయానంద్ నిమ్మల రమేష్ నేత శ్యామ్ ద్యా వతి రాజేశ్వర్ దాసరి రాజన్న గౌరీకర్ రాజు దివాకర్ కాశి వేణి ప్రణయ్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు ఆకుల శ్రీనివాస్ కిషన్ రెడ్డి కొత్తపల్లి సురేష్ తుమ్మనపల్లి లక్ష్మణ్ ఎడ్ల రాజేశ్వర్ నారాయణ సింగ్ ప్రవీణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య స్థానిక సీఐ అజయ్ ఆధ్వర్యంలో పోలీసు లు జగన్నాథ్ చౌక్ లో బందోబస్తు ఏర్పాటు చేశారు నిరసన కార్యక్రమం శాంతియుతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పిల్చుకున్నారు.

# వడ్డీ వ్యాపారులపై పోలీసుల కొరడా

### 30 బృందాలతో ఆకస్మిక దాడులు .. 20 కేసులు నమోదు

### ఇంకా కొనసాగుతున్న దాడులు

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 23,( ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని గ్రామీణ ప్రాంతాలలో పేద లను పట్టిపీడిస్తున్న వడ్డీ వ్యా పారంపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. గత కొంతకాలం నుండి ఆదిలాబాద్ జిల్లాలో వడ్డీ వ్యాపారం విచ్చ లవిడిగా సాగుతోంది. ముఖ్యం గా ఏజెన్సీ ప్రాంతాలలో విచ్చ లవిడిగా సాగుతోంది. అధిక వ డ్డీలు వసూలు చేస్తూ పేదల ర క్తాన్ని తాగుతున్నారు.ఎలాంటి నిబంధనలు పాటించకుండా వి చ్చలవిడిగా వడ్డీ వ్యాపారం చే స్తున్నారు. ప్రత్యేక ఫైనాన్స్ తెరి చి విచ్చలవిడిగా వడ్డీ వసూలు చేస్తూ పేద ప్రజలను పట్టి పీడి స్తున్నారు. ఈ వడ్డీ వ్యాపారం వల్ల వడ్డీలు కట్టలేని పేదలు అ నేకమంది ఇదివరకే ఆత్మహ త్యలు చేసుకున్న సంఘటన లు కూడా ఉన్నాయి. గతంలో మైక్రో ఫైనాన్స్ పేరుతో గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా దో పిడీ జరిగింది. తిరిగి మళ్లీ మైక్రో ఫైనాన్స్ లతోపాటు ఇత ర వడ్డీ వ్యాపారులు విచ్చల విడిగా గ్రామీణ ప్రాంతాలలో వ్యాపారం సాగిస్తున్నారు. ఈ వడ్డీ వ్యాపారం వల్ల పేద ప్రజ లు ఆర్థికంగా పెద్ద ఎత్తున నష్ట పోతున్నారు.దీంతో పోలీసులు ఈ వడ్డీ వ్యాపారం పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ వడ్డీ వ్యాపారులు అటు ప్రభు త్వానికి మోసం చేస్తూ ఇటు ప్రజలను కూడా నిలువునా దోచుకుంటున్నారు. ప్రభుత్వా నికి జీఎస్టీ తో పాటు ఎలాంటి పనులు చెల్లించకుండా ఇష్టారీ తిన వ్యవహరిస్తూ వడ్డీ వ్యాపా రం చేస్తున్నారు. ఎలాంటి కష్టం లేకుండా సునాయాసంగా వడ్డీ పేరుతో పేదల నడ్డి వీరుస్తున్నా రు. ఏజెన్సీ ప్రాంతాలలో ఫైనా న్సుల పేరిట పెద్ద ఎత్తున షట ర్లు దుకాణాలు తెరిచి ఈ వ్యా పారం బహిరంగంగా నిర్వహి స్తున్నారు. తమకు అనుమతు లు ఉన్నాయంటూ బుకాయి స్తూ ప్రజలను, పోలీసులను, అధికారులను తప్పు తోవ ప ట్టిస్తూ బహిరంగంగా ఈ వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. ము ఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో ఫైనాన్స్ వడ్డీ వ్యాపారానికి ఎ లాంటి అనుమతులు లేకపో యినప్పటికీ విచ్చలవిడిగా వ డ్డీ వ్యాపారాలు, దుకాణాలు తెరిచి నిర్వహిస్తున్నారు. పోలీ సులు గానీ, అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడలేకపో తున్నారు. వడ్డీ వ్యాపారులు స్థానికంగా తమకున్న పలుకు బడితో పోలీసులను ఇతర నా యకులను తమ గుప్పిట్లో ఉం చుకొని ఈ వడ్డీ వ్యాపారం సా గిస్తున్నట్లు తెలుస్తోంది. నిబం ధనలకు విరుద్ధంగా సాగుతు న్న ఈ వడ్డీ వ్యాపారం పై ఇంత వరకు ఎవరి దృష్టి సారించలేక పోయారు. అయితే కొత్తగా ప దవీ బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ ఈ వడ్డీ వ్యాపారంపై ప్రత్యేక దృష్టి సారించారు. గత కొన్ని రోజుల నుంచి వడ్డీ వ్యాపారు లపై కొరడా ఝులిపిస్తున్నారు.జనాల రక్తాన్ని పిండి పీడిస్తు న్న వడ్డీ వ్యాపారులపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎ స్ కొరడా ఝుళిపిస్తున్నారు. దీంతో వడ్డీ వ్యాపారుల గుండె ల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా 6 మండలాల లో 30 బృందాలతో ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నారు. ప్రజల వద్ద అధిక వడ్డీ వసూ లు చేసే వడ్డీ వ్యాపారుల పై జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 20 కేసుల నమోదు చేశారు. ఆకస్మిక దాడులతో వ డ్డీ వ్యాపారాల వద్ద గల ప్రామి సరీ నోట్లు, స్టాంప్ పేపర్స్, చె క్కులు, స్థలాల డాక్యుమెంట్ స్వాధీనం చేసుకున్నారు. ఆది లాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, ఇచ్చోడ, బోథ్, ఉ ట్నూర్ తదితర ప్రాంతాలలో ఏ కకాలంలో ఆకస్మిక దాడులు ని ర్వహిస్తున్నారు. ఈ దాడులు ఇంకా కొనసాగుతున్నాయి. ప్రత్యేక నిఘా సారించి వడ్డీ వ్యాపారులను తమ అదుపు లోకి తీసుకొని విచారణ జరు పుతున్నారు. ఇటు జీఎస్టీ అధి కారుల అటు ఐటి అధికారుల కల్లు గప్పి ఈ వ్యాపారాన్ని వి చ్చలవిడిగా సాగిస్తున్నారు. ఇ కనైనా ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్పీ తీసుకున్న నిర్ణయం పట్ల వడ్డీ వ్యాపారం తగ్గుతుందా అనే సందేహాలు వ్యక్తం అవుతు న్నాయి.



# హెల్మెట్ ధరిద్దాం... ప్రాణాలను కాపాడుకుందాం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం ద్వారా ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రాణాల ను కాపాడుకోవాలని ఖానాపూ ర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హితవు చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి పట్టణ కేంద్రం లోని ప్రముఖ వ్యాపార వేత్త దీ పక్ చింతవార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నేడు వారి కుటుంబ సభ్యులు పెద్ద కర్మ కార్యక్రమాన్ని నిర్వ హించగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజర య్యారు.ఈ సందర్భంగా దీపక్ చింతవార్ చిత్రపటానికి పు ష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా రోడ్డు నిబంధ నలు పాటించాలన్నారు. చిన్న పాటి నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోయే అవ కాశాలుంటా యని తెలిపారు. ప్రతి వాహన దారుడు తప్పని సరిగా హెల్మె ట్ ధరించి, ద్విచక్ర వాహనాల ను నడవాలని సూచించారు. తల్లి తండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలను నడప డానికి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశా రు. పట్టణ ప్రాంతాల్లో అవలం బిస్తున్న చట్టాన్ని త్వరలో మన ప్రాంతంలో అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని పే ర్కొన్నారు. దీపక్ చింతవార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెం దటం బాధాకరమని అన్నారు. అనంతరం ద్విచక్ర వాహన దా రులకు హెల్మెట్లను పంపిణీ చే శారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ నాయకులు, ప్రముఖు లు తదితరులు పాల్గొన్నారు.





## ఆదివాసీ ఆడబిడ్డ వివాహానికి హాజరైన గజానంద్ నాయక్

**నార్నూర్ ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన ఆదివాసీ కోలాం ఆడబిడ్డ, బాపూరావ్ లెతి బాయి దంపతుల కుమార్తె వివాహం బోయిలికాసా గ్రామంలో జరిగిన వివాహానికి లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పేదింటి ఆడబిడ్డ వివాహానికి తనవంతు ఆర్థిక సహాయం అందజేశారు. నూతన వధు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.



## అంత్యక్రియల్లో పాల్గొన్న గజానంద్ నాయక్

**నార్నూర్ ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ లోని బజాజ్ షోరూం యాజమని, తాడిహడప్నూర్ గ్రామ నివాసి రాథోడ్ సంతోష్ మాతృమూర్తి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రాఘాడ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్ రాథోడ్ మధుకర్, బిజెపి సీనియర్ నాయకులు రాథోడ్ బాబూలాల్, లింబా మహారాజ్ మరియు కుటుంబ సభ్యులు బంధు మిత్రులు ఉన్నారు.



## గుర్రాల తాండలో దేశీ దారు పట్టివేత

### ఎక్షైజ్ సర్కిల్ ఇన్సెక్టర్ జుల్ఫే కర్ అహ్మద్

**ఇచ్చోడ రూరల్ ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి)** కొత్తగా ఏర్పడిన సోనాల మండలం గుర్రాల తండా గ్రామంలో ఇద్దరు వ్యక్తులు మహారాష్ట్రకు చెందిన దేశీగారు లిక్కర్ విక్రయిస్తుండగా కట్టుకున్నట్లు పిచ్చోడా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జుల్ఫే కర్ అహ్మద్ తెలిపారు. మంగళవారం ఉద యం సుమారు 11:30 సమ యంలో సొనాల మండలంలో ని గుర్రాల తండా గ్రామంలో కొందరు వ్యక్తులు మహారాష్ట్ర కి చెందిన దేశీదారు లిక్కర్ ఆ మ్ముతున్నట్టు కచ్చితమైన స మాచారం మేరకు ఎక్సైజ్ ఎ స్సై, సిబ్బంది గుర్రాల తండా గ్రామంలో తనిఖీలు నిర్వహిం చగా చౌహాన్ సంజీవ్, చౌహాన్ కల్పన అనే వ్యక్తులు మహారా ష్ట్ర కి చెందిన దేశీదారు అమ్ముతుండగా పట్టుబడినట్లు తెలి పారు. వారి ఇద్దరి వద్ద సుమా రు 90 ఎమ్ ఎల్ పరిమాణం గల 105 బాటిల్స్ ల భించా యని, వారిద్దరినీ అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్టు ఎక్సై జ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫేకర్ అహ్మ ద్ తెలిపినారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై విజయ లక్ష్మి, సి బ్బంది బాపురావు, కార్తీక్, మౌ నిక , అరుణ, మయూరి పాల్గొ న్నారు. ఎవరైనా దేశీదారు, నా టుసారా కలిగి ఉన్న ,అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫేకర్ అహ్మద్ తెలి పారు.

# సమిష్టి కృషితో 2025-26 ఆర్థిక సంవత్సరం లక్ష్యాలు

### లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహాయ సహకారాలు అందించాలి.. ఎల్ డి ఎం ఉత్పల్ కుమార్




**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి)** బ్యాంకాక్ లు ఐకెపి ఉద్యోగులు సమిష్టి కృషితో లక్ష్యాల సాధనకు కృషి చేస్తామని, 2025 26 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లక్ష్యాలు సాధనకు బ్యాంకర్లు సహకరించాలని ఎ ల్డీఎం ఉత్పల కుమార్ బ్యాంక ర్లను కోరారు. బుధవారం సా యంత్రం ఇచ్చోడ మండల కేం ద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో ఇచ్చోడ క్లస్టర్ పరిధి లోని ఇచ్చోడ, బజార్హత్నూర్, బోథ్, నేరడిగొండ, సిరికొండ, మండలాల మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, ఎస్సీ కార్పొరేషన్, బ్యాంక్ లింకేజ్ డిపిఎం, ఏపీ ఎంలు, సీసీలతో జేఎల్ఎంబిసి మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాబోయే రోజుల్లో రాజీవ్ వికాసం వ్యవసాయ రుణాలు బ్యాంకు లింకేజ్ పీఎంఈజిపి పిఎం ఎఫ్ఎంఈ ఎస్సీ ఎస్టి బిసి మైనార్టీ కార్పొరేషన్ తది తరులు రుణాల లక్ష్యాల సాధ న కోసం బ్యాంకర్లు ఏపీఎంలు సీసీలు సంబంధిత శాఖ అధికా రులు అందరు ఒకరితో ఒకరు మంచి స్నేహబవంతో కోఆర్డినే షన్ చేసుకుని ఈ ఆర్థిక సంవ త్సరానికి సంబంధించిన లక్ష్య సాధన కోసం కృషి చేయవలసి న బాధ్యత మీ అందరిపై ఉంద ని అన్నారు. గత సంవత్సరం గ్రౌండ్ గాక పెండింగ్లో ఉన్న రు ణాలను తొందర్లోనే గ్రౌండ్ చే యాలని బ్యాంకర్లను కోరారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకే జీ డిపిఎం శోభారాణి మాట్లా డుతూ 2024 25 ఆర్థిక సంవ త్సరానికి డి ఆర్ డి ఏ నిర్దేశిం చిన లక్ష్యాన్ని సాధించడం జరి గిందని, గత ఆర్థిక సంవత్స రంలో 105/బ్యాంకు లింకేజీ రుణం ప్రగతి సాధించడం జరి గిందని, దీనికి సహకరించిన జిల్లాలోని అన్ని బ్యాంక్ మేనేజ ర్లకు, ఫీల్డ్ ఆఫీసర్లకు, బ్యాంక్ సిబ్బందికి ఏపీఎంలకు, సీసీల కు శుభాకాంక్షలు తెలిపారు. ఎనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ డైరెక్టర్ బాదావత్ కిషన్ మా ట్లాడుతూ ఎన్ ఆర్ ఎల్ ఎం స్కీం కింద ఐదు లక్షల నుంచి రెండు కోట్ల వరకు మేకలు, గొ ర్రెలు కోళ్లు తదితర యూనిట్ పెట్టుకునే వారికి పెద్ద మొత్తం లో సబ్సిడీ ఉంటుందని, ఈ స్కీం పైన ఆసక్తి ఉన్న లబ్ధిదా రులు మండల స్థాయిలో ఎని మల్ హస్బెండ్ డాక్టర్లను జిల్లా స్థాయిలో ఏడిని కలిస్తే దీని పై న పూర్తి అవగాహన కల్పించ డం జరుగుతుందని, ఈ పథ కాలలో పెద్ద మొత్తంలో సబ్సిడీ లభిస్తుందని అన్నారు. నాబార్డ్ డిడిఎం అబ్దుల్ రౌఫా మాట్లా డుతూ నాబార్డ్ అనుసంధానం తో సోలార్ బిజిలి, రోష్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చే స్తున్న సబ్సిడీ పథకాలు చాలా ఉన్నాయని, ఆ పథకాల పైన ప్రజలకు ఆహ్వాన కల్పిస్తే ఆ ప థకాలు గ్రౌండ్ చేయడానికి ఆ స్కారం ఉంటుందని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ డీఈవో మా ణిక్ రావు మాట్లాడుతూ గత సంవత్సరం గ్రౌండ్ గాక పెండిం గ్ లో ఉన్నా రుణాలను వెంట నే గ్రౌండింగ్ చేయాలని,ఎల్ డి ఎం ను కోరారు. నేరడిగొండ ఏ పీఎం రాథోడ్ ఉత్తమ్ మాట్లా డుతూ నేరేడిగోండ మండలం లో హెచ్డిఎఫ్సి బ్యాంకు వారు ఎన్ఓసి సర్టిఫికెట్ ఇవ్వకపోవ డం వల్ల స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ చేయాలంటే ఇబ్బందులు ఎ దురవుతున్నాయని, ఆ సమ స్య పరిష్కారానికి సహాయ స హకారాలు అందించాలని కోరా రు. చాలాసార్లు హెచ్డిఎఫ్సి బ్యాంక్ వెళ్లిన బ్యాంక్ అధికా రులు తిప్పుకుంటున్నారు తప్పా గాని ఎన్ ఓ సి ఇవ్వడం లో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని ఎల్ డి ఎం ఉత్పల్ కుమార్ దృష్టికి తీసు కెళ్లారు. ఈ సందర్భంగా ఎల్ డి ఎం ఉత్పల్ కుమార్ సమ స్య పరిష్కారా నికి కృషి చేస్తా నని ఏపిఎం నేరేడిగొండ ఉత్తం కు హామీ ఇవ్వడం జరిగింది. ఎల్ డి ఎం ఉత్పల్ కుమార్ బ్యాంకులలో పేరుకుపోయిన లాంగ్ మొండి బకాయిలు పైన బ్యాంక్ మేనేజర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఎల్డీఎం మాట్లాడుతూ అ న్ని అర్హత కలిగిన అన్ని పథకా లలో లబ్ధిదారులకు బ్యాంకర్లు ఒకటికి రెండుసార్లు పరీక్షించి కావలసిన అర్హతలు ఉంటే రు ణాలు మంజూరు చేయడంలో ఆలస్యం చేయవద్దని కోరారు. త్వరలోనే రాజీవ్ యువ వికా సం పథకాలలో చాలామంది దరఖాస్తు చేసుకున్నారని వా టిని వెంటనే ఆరులైన వారికి రుణాలు అందించడానికి సిద్ధం గా ఉండాలని బ్యాంకర్లను కో రారు.ఈ సమావేశంలో ఎస్బిఐ ఎస్ఆర్ ఇచ్చోడ బ్యాంక్ మేనే జర్ సునీల్, డిఆర్డిఏ బ్యాంకు లింకేజీ డీపీఎం బి శోభారాణి, పై ఐదు మండలాల బ్యాంక్ మేనేజర్లు, క్షేత్ర అధికారులు ఏపీఎం లు మాధవ్ ఉత్తం డి ఆర్ పి శివశంకర్ ఐదు నాలు గు మండలాల నుంచి సీసీలు మాధవ్ నారాయణ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు

### ప్రజలు సంయమనం పాటించాలి

### మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి

### సోషల్ మీడియా వాట్సాప్, ఇన్ స్టా గ్రామ్, ఫేస్బుక్, ఎక్స్‌ల పోస్టులపై నిఘా


### ఎలాంటి సందేహాలకైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్ర దించండి

### ప్రజలు ఎలాంటి అత్యవసర స మయంలోనైనా డయల్ 100 ని సంప్రదించండి

### ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్. జీవ న్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి)** సోషల్ మీడియాలో వచ్చే వ దంతులను ప్రజలు నమ్మవద్ద ని ప్రజలు సంయమనం పాటిం చాలని, మత విద్వేషాలను రె చ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సోషల్ మీడి యా, వాట్సాప్,ఇన్ స్టాగ్రామ్, ఫేస్బుక్, ఎక్స్ ల పోస్టు లపై ని ఘా సారిస్తున్నామని ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి అన్నారు. ఎలాంటి సందేహాల కై నా జిల్లా పోలీసు యంత్రాం గాన్ని సంప్రదించాలని, ప్రజలు ఎలాంటి అత్యవసర సమయం లో నైనా డయల్ 100 ని సంప్ర దించాలని ఆయన కోరారు.మత విద్వేషాలు రెచ్చగొట్టేలా, ఇరు వర్గాలను రెచ్చగొట్టేలా పో స్టులను తయారుచేసినా, వా టిని సోషల్ మీడియాలో పోస్ట్ చేసినా వారిపై చట్టపరమైన చ ర్యలు తీసుకోబడతాయని ఆ దిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. జిల్లా వ్యా ప్తంగా సోషల్ మీడియా పోస్టు లపై ప్రత్యేకంగా నిఘా ఏర్పా టు చేయడం జరిగిందని తెలి పారు. ఫేస్బుక్, ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్, ఎక్స్ లాంటి ఇతర సోషల్ మీడియాలలో పోస్టుల పై అదిలాబాద్ పోలీస్ సిబ్బం ది పర్యవేక్షిస్తుంటారని తెలిపా రు. మత విద్వేషాలను రెచ్చ గొట్టేలా కానీ, ఇరు వర్గాలను కించపరిచేలా ఎలాంటి పోస్టు లు పెట్టిన వారిపై చర్యలు త ప్పవని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవ ద్దని సూచించారు. ఎలాంటి అ నుమానాలైనా, సందేహాలైనా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. జి ల్లా పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే వి ధంగా ప్రజలకు అందుబాటు లో ఉంటుందని తెలిపారు. ఎ లాంటి అత్యవసర సమయం లోనైనా ప్రజలు డయల్ 100 ను సంప్రదించాలని జిల్లా పోలీ సు యంత్రాంగం ఐదు నిమిషా ల వ్యవధిలో సంఘటన స్థలా లకు చేరుకునే విధంగా పూర్తి సంసిద్ధంగా ఉందని తెలిపారు.



## పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

### భూక్యా జాన్సన్ నాయక్

**ఖానాపూర్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో నిన్న జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్య అని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని పిలుపు నిచ్చారు.ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైనటువంటి ప్రజలపై తుపాకీ తూటాలతో దాడి చేయడం నీతిమాలిన చర్య అని విరుచకబడ్డారు. మానవత్వం ఉన్న వారెవరు ఇలాంటి చర్యలు చేపట్టరని తెలిపారు. ఇలాంటి ఉగ్రమూఖలను తప్పకుండా తుదముట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉగ్రదాడిలో మరణించిన వారికి తన ప్రగాడ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకి ఉన్నత స్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరు కోలుకోవాలని ఆకాంక్షించారు.

# భూభారతి చట్టం-రైతుల చుట్టం





### రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని శా లు వాతో సత్కారం

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి)** రైతుల పాలిట శాపంగా మారి న ధరణి పోర్టల్ వ్యవస్థను బం గా ళాఖాతంలో కలిపేస్తామని, ఆనాడు మాటిచ్చి నేడు ఆ మాటను నిలబెట్టు కొని రైతు లకు అండగా నిలుస్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాస నసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఆదిలా బాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కె ట్ కమిటీ యార్డులో నిర్వహిం చిన భూభారతి చట్టంపై అవ గా హన కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ బడా బాబు ల అవినీతికి అస్త్రంగా మారి నా ధరిని పోర్టల్ ను నేడు ప్ర జాప్రభుత్వం రద్దు చేసి దాని స్థానంలో భూ భారతి చట్టాన్ని రూపొందించి రైతులకు మేలు చేకూరేలా చర్యలు చేపడు తోం దని అన్నారు. ప్రతి ఒక్క సా మాన్య వ్యక్తి భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా మం డల స్థాయిలోనే పరిష్కరించ బడతాయని తెలిపారు. అనం తరం ఇటీవల జిల్లా కలెక్టర్ రా జర్షి షా ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు పొం దిన సందర్భంగా కలెక్టర్ ని ఎమ్మెల్యే శాలువాతో సత్కరిం చి, శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేసి నందుకుగాను అవార్డు వ రించిందని అన్నారు. జిల్లాకు ప్రజలకు మరిన్ని సేవలు అం దించాలని ఆకాంక్షించారు. అ నంతరం కళ్యాణ లక్ష్మీ,షాది ము భారక్ చెక్కులను లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. తద నంతరం మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన జొన్నల కొను గులు కేంద్రాలన్నీ ప్రారంభించా రు.ఈ కార్యక్రమంలో సబ్ కలె క్టర్ యువరాజ్ మర్మాట్, జా యింట్ కలెక్టర్ శ్యామల దేవి, ఎంఆర్ఓ ప్రవీణ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖా డే ఉత్తం, జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంత్, వ్యవసాయ శాఖ అధికారి గణేష్ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రై తులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో డబుల్ బెడ్ రూమ్

### కాలనీ తాగునీటి సమస్య పరిష్కారం

### బోరు ప్రారంభించి నీటిని తాగిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**నిర్మల్ ఖానాపూర్ బ్యూరో ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో గల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో వేసవి త్రాగునీటి సమస్యను స్థానిక ఎమ్మెల్యే వెడమ బొచ్చు పటేల్ తీర్చేశారు గతంలో కాలనీవాసుల వినతి మేరకు రెండు బోర్ బావులను వేయించి బుధవారం మధ్యాహ్నం ప్రారంభించి అవే బోర్ నీటిని ఎమ్మెల్యే త్రాగారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలు నివసిస్తున్న డబల్ బెడ్ రూమ్ కాలనీలో శాశ్వతంగా నీటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఎలాంటి సమస్యలు ఉన్న తమకి దృష్టికి తెచ్చినట్లయితే తక్షణమే పరిష్కరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజి మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూసఫ్ ఖాన్ జహీర్ ఖాన్ తోట సత్యం కావలి సంతోష్ మండల పార్టీ అధ్యక్షులు ధనికని దయానంద్ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్ నయీమ్ మైస శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ తదితరులు పాల్గొన్నారు.




## భైంసా పట్టణంలో ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ

### ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన

### విద్యార్థులను సన్మానించిన జిల్లా ఎస్పీ

### డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ బ్యూరో 23(ప్రజా జ్యోతి)**

మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన ముధోల్,లోకేశ్వరం, కుబీర్ , భైంసా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల భైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులను జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల సన్మానించారు. భవిష్యత్తులోమరిన్ని ఉత్తమ ర్యాంకులతో ఉన్నత శిఖరాలను అధిగమించాలని ఆశీర్వదించారు. ఇది ఇలా ఉండగా ప్రతి బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా వాణి భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులు ఆన్లైన్లో పొందుపరుస్తూ ఏ మేరకు సమస్యలు పరిష్కారం ఏప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని ఎస్పీ జానకి షర్మిల అన్నారు. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఇన్స్పెక్టర్ లు సైలు, గోపినాథ్, మల్లేష్, ఎస్ఐ లు శంకర్, అశోక్, రవీందర్ పద్వాల్, గౌస్, భరోసా సెంటర్ సిబ్బంది జ్యోతి, శిరీష, క్యాంప్ ఇన్చార్జి రఘు విర్ త దితరులు పాల్గొన్నారు

## విద్యతో పాటు మానవత్వ విలువలు కలిగిన విద్యార్థులు

### స్కూల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు ఆదర్శం

### మెరిట్ విద్యార్థులకు సన్మానం

### ఖానాపూర్ ఎస్ ఐ శ్రావణి



**ఖానాపూర్ ప్రతినిధి 23 (ప్రజా జ్యోతి )** విద్యార్థులు విద్యా తో పాటు మానవత్వ విలువలు పెంచుకోవాలని, అందుకు తల్లిదండ్రులు, టీచర్లు కృషిచేయాలని ఖానాపూర్ ఎస్.ఐ. శ్రావణి అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ హైస్కూల్ లో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు పాఠశాల ఆవరణలో 15 సీసీ తీర్మానం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆదర్శనీయమని అన్నారు బాల్య దశనుండే పిల్లలు ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే భవిష్యత్తులో సమాజం లో ఉన్నత స్థానాల్లో నిలుస్తారని వెల్లడించారు. ఒక ప్రభుత్వ పాఠశాలలో పిల్లల, పాఠశాల భద్రతకోసం సి.సి. ల ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు, టీచర్లను అభినందిస్తున్నానని ప్రశంసించారు. అనంతరం ప్రతిభ చాటున విద్యార్థులను సన్మానించారు విద్యా తో పాటు విద్యార్థులకు తోటి మనుషులకుఆర్థిక సహాయం చేయడం మానవత్వం అన్నారు ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు మాట్లాడుతూ సెలవుల్లో ఇంటివద్ద పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు కనిపెట్టి ఉండాలని, సాధ్యమైనంతవరకు సెల్ ఫోన్ లకు పిల్లలను పడకుండా చూడాలన్నారు అంతకు ముందు 6 నుండి 9 తరగతుల 11 సెక్షన్లలో మార్కులు ఎక్కువ సాధించిన 11 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్.ఐ. శాలువ కప్పి సన్మానించారు. పాఠశాల పూర్వ విద్యార్థి గొర్ల సాయిప్రసాద్ ఆసుపత్రి ఖర్చుల కోసం విద్యార్థులు జమచేసిన 11వేల రూపాయలను విద్యార్థుల తరపున ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఆమె అభినందించారు. తర్వాత సి.సి. కెమెరాల పనితీరును 4 గురు కమిటీ టీచర్లకు ఎస్సై వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, జాడి శ్రీనివాస్, తొంటి శంకర్, షేక్ ఇమ్రాన్, దీప్తి, సయ్యద్ ఫరాజ్ అహ్మద్, కిషన్ ప్రసాద్, విజయ్, షఫీ, రవి, చందన, లక్ష్మణ్ రావు, పుప్పాల స్వప్న, గంగాధర్, రమేష్, సృజన, ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిధులతో ఆలయాలు అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే

### మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 23,( ప్రజా జ్యోతి)** ఆలయాల నిర్మాణానికి ప్రభు త్వ నిధులు ఖర్చు చేసిన ఘన త మాజీ ముఖ్యమంత్రి కేసీఆ ర్ కు మాత్రమే సాధ్యమైందని మాజీ మంత్రి జోగు రామన్న అ న్నారు.సనాతనంగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాల విశి ష్టతను, భావి తరాలకు తెలి య చేస్తూ సన్మార్గం లోనడవా లని మాజీ మంత్రి జోగు రామ న్న అన్నారు. ఆదిలాబాద్ గ్రా మీణ మండలం చాందా టీ గ్రామంలో నిర్మించిన రేణుక మాత ఆలయ విగ్రహ ప్రతిష్టా పన వేడుకలను బుధవారం ఘనంగా జరిపారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న మాజీ మం త్రి జోగు రామన్న కు నిర్వాహ కులు సాదరంగా స్వాగతం ప లికారు. ఆలయ అభివృద్ధికి ఆ యన అయిదు లక్షల రూపా యల సహాయం అందించడం పట్ల గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. చాందా గ్రామానికి చెందిన రేణుకా ఎల్లమ్మ నాట్య మండలి ప్రతినిధులు గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహించి, ఆల య నిర్మాణం కోసం విరాళాల ను సేకరించగా ఆయన వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వేద పండితుల మం త్రోచ్చారణల నడుమ ప్ర త్యేక పూజలు, హారతులు అం దచేసి అమ్మవారిని ఆరాధిం చారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న మాట్లా డుతూ ఆలయాల నిర్మాణాల కు మొదటిసారి ప్రభుత్వ నిధు లను కేటాయించు కోవడం బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ ఘన త కేసీఆర్ తోనే సాధ్యమైందని అన్నారు. రేణుక మాత కృప తో గ్రామస్తులంతా సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఆలయాల అభివృ ద్ధికి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని, లక్షలాది రూపాయలతో ఆలయాల పు నర్నిర్మాణం, అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తు చేశారు. హిం దూ సంస్కృతి, సంప్రదాయాల కు ఎంతో విశిష్టత ఉందన్న ఆ యన వాటిని సంరక్షించుకోవ లసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. నాయ కులు గంద్ర త్ రమేష్, పండ్ల శ్రీనివాస్, కొండ గణేష్ దమ్మ పాల్, బట్టు సతీష్, కుమ్ర రా జు, మహేష్, తదితరులు పా ల్గొన్నారు.

